నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. రిజర్వ్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనం నడుమ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మురళి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ దుర్గం శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాండ్ డ్రమ్స్ అందజేత

నవతెలంగాణ-బేల

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చప్రాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అడనేశ్వర ఫౌండేషన్, జడ్పిటిసి ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ.7వేల విలువగల బ్యాండ్ డ్రమ్స్‌లను శుక్రవారం ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె, బేల మాజీ సర్పంచ్ మస్కె తేజరావు, సర్పంచ్ దౌలత్‌రావు, నాయకులు యాసం సతీష్, షాలిక్ నకాతే, స్కూల్ చైర్మన్ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పురపాలక సంఘాల ఆధునీకరణకు చర్యలు



నస్పూర్: జిల్లాలోని పురపాలక సంఘాల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు చేపడతామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన జంక్షన్‌లను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పురపాలక సంఘం అభివృద్ధి, ఆధునీకరణ, సుందరీకరణలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ టాకీస్ చౌరస్తాలో ప్రకృతి నేపథ్యం, బెల్లంపల్లి చౌరస్తాలో దేశభక్తి నేపథ్యంతో జాతీయ జెండా, త్రివిధ దళాల సైనికుల ప్రతిమలు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో కుటీర పరిశ్రమలను ప్రతిబింబించేలా రూ.కోటి55లక్షలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పురపాలక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, పోలీసు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల సంఘం జిల్లా కన్వీనర్ రాజారెడ్డి మృతి



నస్పూర్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా కన్వీనర్ లయన్ రాజారెడ్డి శుక్రవారం మృతి చెందాడు. రాజారెడ్డి 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలు తీర్చడానికి కృషి చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, మంచిర్యాల జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా పని చేశారు. ప్రైవేట్ పాఠశాలల సంఘం అభివృద్ధికి పాటుపడ్డారు. రాజిరెడ్డి మృతి చెందిన విషయం తెలియడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యజమానులు, నాయకులు తరలివెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతికి సంతాపంగా శనివారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షులు మల్లెత్తుల రాజేంద్రపాణి, గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిందం చంద్రశేఖర్, కోశాధికారి కె.శ్యాంసుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కలెక్టర్ చేతుల మీదుగా తహసీల్దార్‌కు ప్రశంసాపత్రం



జన్నారం : మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను తహసీల్దార్ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నాయక్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలు తమకు సహకరించి మండలాభివృద్ధికి పాటుపడాలని కోరారు. మండలాన్ని ఉత్తమ మండలంగా అభివృద్ధి చేయడానికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్‌ను పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

యాదవులకు గొర్రెలు, మేకల మందుల పంపిణీ

జన్నారం : మండలంలోని తపాలాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ నైనాల తిరుపతి, డాక్టర్ కిరణ్ యాదవులకు గొర్రెలు, మేకల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలి కాలంలో గొర్రెలు, మేకలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆదివాసులు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు

ఆదిలాబాద్‌టౌన్ : వెనకబడిన ఆదివాసులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. గణతంత్ర్య వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయల శంకర్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీ సోయం మాట్లాడుతూ దేశంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆదివాసుల కోసం జన్‌మన్ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ సద్వినియోగం చేసుకునేలా వికసిత్ భారత్ యాత్రను చేపట్టామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లాలామున్న, ముకుంద్, జ్యోతిరెడ్డి, వేదవ్యాస్, అభినవ్ సర్దార్, ధోని జ్యోతి, రాజేశ్ పాల్గొన్నారు.

అంకితభావం..పారదర్శకతతో
అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అంకితభావం, పారదర్శకతనతో కృషిచేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ప్రజాపాలనలో రైతులు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, ఉద్యోగులు, కార్మికులు, చేతివృత్తిదారులు, అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిలో సాధించిన ప్రగతిపై మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో అభయహస్తం ఆరు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు వర్తింపజేస్తుందని గుర్తుచేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 11.54లక్షల మంది ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 1672 రోగాలకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. మిగితా పథకాలను సైతం అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్క, ప్రజాప్రతినిధులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మురిసిన
మువ్వన్నెల జెండా..!

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్లు
- అలరించిన శకటాలు..సాంస్కృతిక కార్యక్రమాలు



ఉమ్మడి జిల్లాలో మువ్వన్నెల జెండా మురిసింది. ఊరూ-వాడా జాతీయ పతాకం రెపరెపలాడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి వేడుక కావడంతో అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా జిల్లాల్లోని పోలీసు పరేడ్ మైదానాల్లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదిలాబాద్‌లో రాహుల్‌రాజ్, నిర్మల్‌లో అశీష్ సంగ్వాన్, ఆసిఫాబాద్‌లో హేమంత్ బోర్కడే, మంచిర్యాల జిల్లాలో బదావత్ సంతోష్ జాతీయ జెండాలను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, చేపట్టిన ప్రగతిని వివరిస్తూ చేపట్టిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. దేశభక్తి గేయాలపై వివిధ పాఠశాలల చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఆయా శాఖల్లో అమలవుతున్న పథకాల ప్రగతిపై స్టాళ్లను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంల్లో ఆయా జిల్లాల ఎస్పీలు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాను అగ్రగ్రామిగా నిలుపుదాం

- ప్రగతి సాధనలో భాగస్వాములు కావాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్



నవతెలంగాణ- నిర్మల్

ప్రజాప్రతినిధుల సహకారం..అధికారుల పనితీరుతో నిర్మల్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగ్రామిగా నిలిపేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ అన్నారు. మహానీయుల ఆశయాలు, త్యాగాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా సేవకులుగా సాగుతున్న మన ప్రయాణం ఫలప్రదం కావాలని ఆకాంక్షించారు. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయబోతుందని తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించామని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయాన్ని రూ.10లక్షలకు వర్తింపజేస్తోందని తెలిపారు. ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం ఆరు గ్యారంటీలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. జిల్లాలో 2.46లక్షల దరఖాస్తులను స్వీకరించినట్లు వివరించారు. శాంతి భద్రతలు పరిరక్షించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రత, శాంతి, సుస్థిరతల పరిరక్షణ కోసం అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు.



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- మోడీ మతతత్వ విధానాలు ప్రతిఘటించాలి
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మోడీ మతతత్వ విధానాలు వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను కార్మికులు, కర్షకులు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. బిజెపి అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైందని, రైతు, కార్మికవర్గ సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదని విమర్శించారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, కానీ నేడు ఉద్యోగ కల్పన కలగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిందని, కానీ ధరలు కనీవిని ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయని, స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లపరం చేస్తోందని, మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతోందని తెలిపారు. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వప్రయత్నం చేస్తోందని, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని పేర్కొన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని, సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్(ఓపిఎస్)ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తోందని తెలిపారు. వీటన్నింటిని నిరసిస్తూ ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెరక శ్రీకాంత్, ఆనంద్‌కుమార్, కృష్ణమాచారి, రాజ్‌కుమార్, మాట్ల రాజు, సమ్మయ్య, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ పాల్గొన్నారు.



మళ్లీ వణికిస్తోంది..!

- ఒక్కసారిగా 7.2డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత
- గజగజ వణుకుతున్న జనం



ఉమ్మడి జిల్లాలో అనూహ్యంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం సాధారణంగా మారుతోంది. రెండు రోజుల క్రితం ఎండ వేడిమి..ఉక్కపోతతో ఇబ్బందులు పడిన జనాలకు..వాతావరణం ఒక్కసారిగా షాక్ ఇచ్చింది. అనూహ్యంగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఉమ్మడి జిల్లాను మళ్లీ గజగజ వణికిస్తోంది. రెండు రోజుల క్రితం జిల్లాలో 19డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. గురు, శుక్రవారాల్లో 7.2డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఒక్కసారిగా 12డిగ్రీల ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రతకు మనుషులు, మూగజీవాలు విలవిల్లాడుతున్నాయి. రక్షణ దుస్తులు, చలి మంటలు కాగుతూ చలి నుంచి రక్షణ పొందాల్సి వస్తోంది. భీంపూర్ మండలం అర్లి(టి)లో 7.2డిగ్రీలు నమోదు కాగా మిగితా ప్రాంతాల్లోనూ 9.5డిగ్రీల వరకు నమోదవుతుండటం చలి తీవ్రతను తెలియజేస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాను చలి తీవ్రత ఇబ్బందులు పడేలా చేస్తోంది. గత నెల రోజుల క్రితం కనిపించిన చలి ప్రభావం.. మధ్యలో కనిపించలేదు. సుమారు పక్షం రోజుల పాటు ఎండ తీవ్రత పెరిగింది. ఈ సమయంలో రోజూ 19డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సమయంలో ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోత అధికంగా ఉండటంతో జనాలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇక చలి ప్రభావం వెళ్లిపోయిందని అనుకున్న తరుణంలో జిల్లాలో మళ్లీ చలి తీవ్రత పెరగడం ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అస్తమా, జలుబు, దగ్గు తదితర వ్యాధులకు గురవుతున్నారు. ఇక మూగజీవాలు సైతం చలిని తట్టుకోలేకపోతున్నాయి. కొందరు రైతులు వాటిపై గోనెసంచీలు కప్పి చలి నుంచి రక్షణ కల్పిస్తున్నారు. మరోపక్క పాలవ్యాపారులు, చిరువ్యాపారులు, ఉదయాన్నే విధుల్లోకి వెళ్లే పారిశుధ్య కార్మికులు, వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి..?

వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం కారణంగా చలి తీవ్రత పెరిగిందని..మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో సంక్రాంతి సమయంలో ఈ ప్రభావం అధికంగా ఉంటుండగా.. ఈ ఏడాది మాత్రం పండగ సమయంలో చలి తీవ్రత అంతగా కనిపించలేదు. కానీ అనూహ్యంగా రెండు రోజుల నుంచి చలి ప్రభావం పెరగడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ చలి నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలు

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయం, సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్, సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలతో నివాళులర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఎస్అండ్‌పీసీ సిబ్బంది, ఆర్ఆర్ఆర్టీ సిబ్బంది, పాఠశాల విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత, కంపెనీ తీసుకుంటున్న సంక్షేమాల గురించి వివరించారు. అనంతరం ఏరియాలోని 12 మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటకాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు పైడిశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైసీఎంఓ డాక్టర్ ఉష, జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది, గనులు డిపార్ట్మెంట్ అధికారులు, సంక్షేమ అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మందమర్రి

లక్సెట్టిపేట : పట్టణంలోని సిఎస్ఐ రైడల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్బిటర్ ఇన్‌చార్జి, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డేవిడ్‌పాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సం మధ్య ఉన్న తేడాను క్లుప్తంగా వివరించారు. దేశ పరిపాలనకు సంబంధించి ప్రామాణిక గ్రంథం భారత రాజ్యాంగం అని అన్నారు. సామాన్య ప్రజలకు రాజ్యాంగం ద్వారానే సేవలందుతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్స్ సత్యవతి, థామస్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం : తన చిన్నతనంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఇన్ని సౌకర్యాలు లేవని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కలమడుగు, జన్నారం పట్టణంలోని స్లేట్ ప్రైవేట్ పాఠశాలలో వేర్వేరుగా నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఇప్పుడున్న విద్యావ్యవస్థ చాలా అధునాతనంగా ఉందన్నారు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యతో పాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు వారి అభిరుచులకు తగ్గట్టుగా నేర్పిస్తున్నారని తెలిపారు. జీవితంలో స్థిరపడే విధంగా పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతోందన్నారు. తన చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడో ఒక ప్రదేశంలో పాఠశాల ఉండేదని, చదువుకోడానికే కష్టంగా ఉండేదని తెలిపారు. సర్పంచుల పదవీ కాలం త్వరలో ముగియనుండడంతో మండలంలోని 29 గ్రామపంచాయతీల సర్పంచులకు స్లేట్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ అమరగొండ సతీష్‌గౌడ్, స్లేట్ పాఠశాల వ్యవస్థాపకులు ఏనుగు సుభాష్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్, ఇసాక్ పాల్గొన్నారు. లిటిల్ హార్స్ పాఠశాలలోనూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం సంపత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుణరాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.సతీష్, ఎంఈఓ కార్యాలయంలో ఎస్.విజయ్‌కుమార్ జెండాలను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.



జన్నారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | జనవరి 27, 2023 | www.navatelangana.com

ఉత్తమ సెక్షన్ అధికారికి అవార్డు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్షన్ అధికారి ఎం.నర్సయ్యకు సీసీఎఫ్ శరవన్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రంతో పాటు నగదు రివార్డును అందుకున్నారు. అటవిని రక్షించడంతో పాటు ప్రభుత్వం ఆరంభించిన హరిత హారంలో భాగంగా నర్సరీని నెలకొల్పడం, నాటిన మొక్కలను సంరక్షించడంలో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఆయన సేవలను గుర్తించి అవార్డును అందించినట్టు తెలిపారు. అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డీఎఫ్ఓ, రాంకిషన్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేత

నవతెలంగాణ-నార్నూర్

కుస్తీ పోటీల్లో రాణించిన విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని శుక్రవారం జిల్లా సార్మేడి మెస్రం దుర్గు పటేల్, ప్రధానోపాధ్యాయుడు చౌహన్ నెహ్రు అందజేశారు. మండలంలోని జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని త్రిష కుస్తీ పోటీల్లో రాణించింది. శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఆమెను సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సార్మేడి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో చదువుతూ ఇటీవల ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో రెండో స్థానాన్ని విద్యార్థిని త్రిష కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని సూచించారు. చదువు భవిష్యత్తుకు పునాది అయితే, క్రీడలు మానసిక ప్రశాంతతనిస్తాయన్నారు. సన్మాన కార్యక్రమంలో పీడీ ఆడే విశ్వనాథ్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బైక్ ర్యాలీ

- ఫిబ్రవరి 16న బంద్‌ను జయప్రదం చేయాలి
- బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కూడళ్ల మీదుగా ఈ ర్యాలీ కొనసాగగా కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్త్రాత్రి, ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి దేవేందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జగన్‌సింగ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్‌షీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని అన్నారు. జాయింట్ ప్లాంట్ పారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయని తెలిపారు. తెలంగాణలో కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల పూర్తయిందని అయినా రైతాంగ కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి పెరిగిపోయిందన్నారు. అంబానీ, ఆధానీల పెట్టుబడులను అధికంగా పెంచిందని, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక దేవిదాస్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ కుంటల రాములు, ఐఎఫ్టీయూ వెంకట్ నారాయణ, బీఆర్ఎస్‌కేవీ జిల్లా నాయకులు అశోక్, నగేష్, మోహన్ పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద నినాదాలు చేస్తున్న కార్మిక,రైతు సంఘాల నాయకులు

మున్సిపల్ మేనేజర్ హఠాన్మరణం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మేనేజర్ దివాకర్ శుక్రవారం హఠాన్మరణం చెందారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదులుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆయన ఇంటికి చేరుకున్న కొన్ని గంటల్లోనే ఆకస్మాత్తుగా అస్వస్థతకు గురై మరణించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. గత కొంత కాలంగా బీపీ, షుగర్, శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకొనే నిమిత్తం స్థానిక పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లి అనంతరం మరణించడం విస్మయానికి గురిచేసింది. కుటుంబ సభ్యులు, కార్యాలయ సిబ్బంది సమాచారం మేరకు గత కొంతకాలంగా ఆయన వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, చలి వాతావరణం అతనికి ఎంతో ఇబ్బందిని కలిగించేదని పేర్కొన్నారు. ఇటీవలే హైదరాబాద్ ఆస్పత్రిలో సైతం వైద్య పరీక్షలు చేయించుకున్న మేనేజర్ అంతలోనే అనంత లోకాలకు వెళతారని ఊహించలేదని వాపోయారు. 2004వ సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగిగా జీవిత ప్రస్థానమును ప్రారంభించిన ఆయన దివ్యాంగుడిగా ఆర్ఐ స్థాయి నుంచి మేనేజర్ స్థాయికి ఎదగడం అభినందనీయం. బల్దియాలో విధి నిర్వహణలో తోటి ఉద్యోగులతో మంచి సహా ఉద్యోగిగా గుర్తించబడుతూ నిత్యం అనేక అర్జీలతో మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసే లబ్ధిదారులకు మంచి ప్రభుత్వ అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రాంతానికి చెందిన ఆయన పట్టణంలోని అంబిక నగర్‌లోని రోడ్ నెంబర్ 10లో నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. బల్దియా మేనేజర్ దివాకర్ అంత్యక్రియలు శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని కుటుంబీకులు పేర్కొన్నారు..

నోట్ బుక్‌లు, పెన్నులు అందజేత



నవతెలంగాణ-జైనథ్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామ మహార్ సంఘం ఉపాధ్యక్షులు బద్రే సుభాష్ ఆధ్వర్యంలో మనుమరాలు తెలంగ్ అద్విత(చీత) చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులు, పెన్సిల్లను అందజేశారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగుర వేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మెన్‌లు అశోక్, దేవిదాస్, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌బాబు, ఉపాధ్యాయులు మహేందర్, సంధ్యారాణి, పంచశీల యూత్ సభ్యులు కామ్రే భీంరావ్, దాసరి ప్రభాకర్ ఉన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- 2కిలోల నువ్వుల నూనె తాగిన తొడసం ఆడపడుచు మెస్రం నాగుబాయి



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఖాందేవుని పూజ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మిని దర్బార్‌లో పాల్గొని మాట్లాడారు. తొడసం వంశస్తులతో కలిసి సాంప్రదాయ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా సౌకర్యం కోసం నిధులు మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. దర్బార్ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ ఆత్రం భాస్కర్, ఎంపీపీ కనక మోతుబాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ అడే, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, డీటీ అమృత్ లాల్, ఎస్సై రవికిరణ్, పూజారులు రాజు పటేల్, రూపదేవ్ పటేల్, తొడసం తెలంగ్‌రావ్, కటోడ తొడసం బాపు రావ్, ఆనంద్‌రావ్ ఉన్నారు

పూజలో రెండు కిలోల నువుల నూనె తాగిన తొడసం వంశ ఆడపడుచు

ఖాందేవుని పూజలో శుక్రవారం కొద్దేపూర్ గ్రామానికి చెందిన తొడసం వంశ ఆడపడుచు మెస్రం నాగుబాయి చేతితో తయారు చేసిన రెండు కిలోల నువ్వుల నూనె తాగిందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది పూజలో తొడసం ఆడపడుచు నువ్వుల నూనె తాగడం ఆనవాయితీగా వస్తోంది.

విఠలేశ్వరుని ఆలయాన్ని నిర్మించాలి

నవతెలంగాణ-తలమడుగు

మండలంలో విఠలేశ్వరుని ఆలయాన్ని నిర్మించాలని శుక్రవారం ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డిని గ్రామస్తులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిధులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. తలమడుగు గ్రామంలో విఠలేశ్వరుని ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జెడ్పీటీసీ, ఎంపీపీ నిధులతో మండల కేంద్రంలో విఠలేశ్వరుని ఆలయాన్ని నిర్మిస్తామని హామి ఇచ్చారు. త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు భూత దేవన్న, శ్రీనివాస్, ఎలుగు అవినాష్, ముత్యాల రవి, రావుల నర్సింగ్, ఎలుగు ఆనంద్, రావుల నారాయణ, ఎంపీటీసీ చంటి, కాడే రామన్న, లింగాల రాకేష్, దీపక్, హర్ష వేణు, రాములు, లింగాల చిన్నన్న, రాజారెడ్డి పాల్గొన్నారు.

మండల ఆపరేటర్‌కు ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ కొరిపెల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా తహసీల్దార్ కార్యాలయ ఆపరేటర్ కిరణ్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్‌ను తహసీల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, కార్యాలయ. సిబ్బంది అభినందించారు.

లుంబినీ బుద్ధ విహార్ కమిటీ ఉపాధ్యక్షులుగా భగత్ శాంతారావ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

లుంబినీ బుద్ధ విహార్ కమిటి నూతన ఉపాధ్యక్షులుగా భగత్ శాంతారావ్‌ను శుక్రవారం పిప్పల్‌ధరిలోని బుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భగత్ శాంతారావ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లుంబినీ బుద్ధవిహార్ కమిటి అధ్యక్షులు తాక్సాండే గజానంద్, పిప్పల్‌ధరి మండల సాధన కమిటి అధ్యక్షులు తెలంగ్ బాపురావ్, ముక్‌నాయక్ యువజన సంఘం ఉపాధ్యక్షులు టంకే ఈశ్వర్, గ్రామస్తులు టంకే హిరాలాల్, గులే సోమన్న, మునేశ్వర్ విజయ్‌కుమార్, టంకే నాగోరావ్, ప్రదీప్, బోరేకర్ లక్ష్మణ్, సుధాకర్, సంఘపాల్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి లేని పెద్ద రాజ్యాంగం భారత దేశానికి ఉందని, పౌరులు వారి బాధ్యతలను గుర్తు చేసుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చౌక్‌లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి భారత్ మాతకి జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గాంధీచౌక్‌లో జాతీయ జెండాను ఎగువేసి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక మంది ప్రాణాల త్యాగల వల్ల సిద్ధించిన స్వతంత్ర్య భారత దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే నేడు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, బీజేపీ నాయకులు లాలామున్న, రాజేష్, జోగు రవి, వేదవ్యాస్, నివేధిత, ధోని జ్యోతి, ముకుంద్, ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో..

జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూజలు చేసి, జెండాను ఎగరవేశారు. అనంతరం మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, క్షమా దేశ్‌పాండే, ప్రమీల జైన్, మంజుల సూర్యవార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్ పాల్గొన్నారు.

జెడ్పీలో గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఇందులో జెడ్పీ సీఈఓ గణపతి పాల్గొని, మహనీయుల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో జెడ్పీ సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

జీఎమ్మార్, వరలక్ష్మి ఫౌండేషన్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలను మహిళ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు మానే సత్యవర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. బెడ్ సైడ్ నర్సింగ్ కోర్సులో మూడు నెలలు శిక్షణ ఉంటుందన్నారు. 18 నుంచి 30 ఏండ్ల మధ్య ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి అయినా వెంటేనే ఉద్యోగం కల్పించబడుతుందని ఉద్యోగం సమయంలో నెలకు రూ.12 నుంచి రూ.15 వేలు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ నెల 29 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని, పూర్తి వివరాలకు 7989082259, 9701954709 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రేపటి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం (టీఏవీఎస్) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్టుకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పూసం సచిన్, ఆత్రం తనుష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని మావలలోని నలంద జూనియర్ కళాశాలలో 28న ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు.

బహుజన జాతులను విముక్తిపరిచింది భారత రాజ్యాంగమే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

భారత రాజ్యాంగమే సకల జాతులను విముక్తిపరిచిందని, బాదిత పీడిత వర్గాలకు నేడు విముక్తి దినమని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్రను నిర్వహించారు. ఈ రథయాత్ర పట్టణంలోని పురవీధుల గుండా కొనసాగి అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిన పూనారు. తిరిగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారత స్వాతంత్ర్యానికి, గణతంత్ర దినానికి తేడా లేకుండా పోతుందని, 26 జనవరి రోజున భారతదేశంలో ఉన్నటువంటి వందల కోట్ల మంది పీడిత వర్గాలకు భారత రాజ్యాంగం రాసి అంబేద్కర్ విముక్తిపరిచాడని అన్నారు. జనవరి 26 నుంచి దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రకుల పేదలు గుర్తించబడ్డారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుందని భారత రాజ్యాంగం రక్షించడమే అన్ని వర్గాల బాధ్యత అన్నారు. భారత రాజ్యాంగంపై సమాజంలో మరింత అవగాహన పరచాల్సిన అవసరం ఉందని అందుకే ఎనిమిదేండ్లుగా భారత రాజ్యాంగ రథయాత్రలు చేస్తూ సమాజానికి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ధర్మ సమాజ పార్టీ నిత్యం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు బరకుంటి రాజీవ్, దర్శనాల అశోక్, గొంటిముక్కుల ఓమన్న, తోంటికూరి సంతోష్, అగ్గిమల్ల నవీన్, సర్కిల్ నరేష్, నలగంటి రవి, జెల్లా రఘువీర్ ప్రసాద్, ప్రవీణ్, దుమ్మ తిరుపతి, అరవింద్, హరిప్రసాద్, సాయి, విను కుమార్, విజయ్, జగదీష్, రాజు ఉన్నారు.

కోర్టు పాత భవన స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి పాత కోర్టు భవనం కూల్చివేత పనులను శుక్రవారం జిల్లా జడ్జి వరప్రసాద్, స్థానిక జడ్జి బి హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్మెంటల్ పనులు పూర్తి కాగానే త్వరలోనే నూతన భవనానికి భూమి పూజ చేసి నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా జడ్జి బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్‌రావ్ దేశ్‌పాండే, న్యాయవాదులు కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న మహిళా కండక్టర్

నవతెలంగాణ-ఉట్నూర్



ఆదిలాబాద్ డిపో బస్సులో శుక్రవారం ప్రయాణికులు బిర్సాయిపేట్ నుంచి ఉట్నూర్‌కు వస్తుండగా మార్గమధ్యలో బస్సు నుంచి ప్రయాణికులు దిగిపోయారు. అతను కూర్చున్న సీట్లలో సెల్ ఫోన్‌ను మర్చి పోయాడు. గమనించిన కండక్టర్ పుష్పలత ఉట్నూర్ డిపో అధికారికి మొబైల్‌ను అందజేసి మానవత్వాన్ని చాటుకుంది. ఆర్టీసీ వారు కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ పోలీస్ ప్రవీణ్, కృష్ణ డిపో సిబ్బంది ఉన్నారు.

కంది క్యాంపు కార్యాలయ ఆవరణలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జైనథ్ జెడ్పీటీసీ అరుంధతి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంచికట్ల ఆశమ్మ, సీనియర్ నాయకులు భరత్ వాఘ్మరే, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావు, నాయకులు ఉన్నారు.



జ్యోతిబాపూలే విగ్రహ సుందరీకరణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ సుందరీకరణ పనులు చేపట్టాలని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. గత 40 సంవత్సరాల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన జ్యోతిబాపూలే విగ్రహం చుట్టూ ఉన్న స్థలాన్ని ఆక్రమించి అవమానించే విధంగా చేశారని వాపోయారు. విగ్రహం చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. నాగరికతకు దూరంగా ఉన్న భారత జాతిని జాగృతం చేసి ప్రపంచాన్ని పరిచయం చేసిన మహనీయుడి విగ్రహం చుట్టూ అపరిశుభ్రంగా ఉండటం తమను కలిచి వేసిందన్నారు. విగ్రహ పవిత్రతను కాపాడడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రజాప్రతినిధులు, స్థానికులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న ఎస్సై

నవతెలంగాణ-సిర్పూర్(టీ)



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రోత్సహించేందుకు, విధుల్లో మరింత సేవలందించాలని ప్రభుత్వం సేవా పురస్కారం అవార్డు ఇస్తుంటాయి. దీనిలో భాగంగా సిర్పూర్ ఎస్సై దీకొండ రమేష్‌కు కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

డబోలి గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ సేవా అవార్డు

జైనూర్: మండలంలోని డబోలి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ రాంప్రసాద్ శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవా అవార్డు కలెక్టర్ హేమంత్, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఎస్పీ సురేష్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీదేవి జిల్లాలోనే ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డును అందుకున్నారు. లింగాపూర్ ఎంపీడీఓ ప్రసాద్‌ను మండలంలో ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి కొత్త మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నందున జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఎంపీడీఓ ప్రసాద్‌కు ప్రశంసాపత్రం అందజేశారు.



రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మంచిర్యాల నుండి బల్లర్ష వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు కిందపడి శుక్రవారం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, ఎర్రని సన్నని గీతలు గల తెల్ల ఫుల్ షర్టు, బూడిద కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని బంధువుల ఆచూకీ కొరకు సిర్పూర్(టి) ప్రభుత్వ ఆస్పత్రిలో భద్రపరిచినట్టు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు మొబైల్ నెంబర్లు 8712658596, 9948481902, 8712658605లకు సమాచారం అందించాలని కోరారు.

కోదండరాంకు ఎమ్మెల్సీ అభినందనీయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ వీరుడు, తెలంగాణవాది, విశ్రాంత ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ పదవీ ఇవ్వడం అభినందనీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, పూర్ణచందర్ రావు, కలికోట రమణయ్య, మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని నిలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ శాఖలో రాష్ట్ర ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి రాష్ట్ర ఉత్తమ అవార్డులు వచ్చాయి, శుక్రవారం ఎస్పీ సురేష్ కుమార్ వాటిని వారికి ధరింపజేశారు. తెలంగాణ పోలీస్ కఠిన సేవ పథకం కింద సీఐ రాణా ప్రతాప్, సిర్పూర్-టి ఎస్సై దీకొండ రమేష్, సేవ పథకం కింద సివిల్ హెడ్ కానిస్టేబుళ్ళు ఎండి జాఫర్ సాదిక్, బి.రమేష్, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ల నస్రుల్లాఖాన్, గోకుల్ రాథోడ్, ఉత్కృష్ట సేవా పథక్ కింద ఏఎస్సై మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బి.రమేష్ ఎంపికయ్యారు.

భారీ జాతీయ జెండాతో ర్యాలీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ భావం ఉట్టిపడేలా భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శుక్రవారం 160 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కుమురం భీమ్ చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌక్, వివేకానంద చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా సాగింది.

సమరయోధుల వేషధారణలో చిన్నారులు

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల వేషదారణలో చిన్నారులు అలరించారు. హోలీ ట్రినిటీ పాఠశాలతో పాటు సరస్వతి పాఠశాల విద్యార్థులు మహాత్మా గాంధీ, అంబేద్కర్, వల్లభాయ్ పటేల్, రుద్రమదేవి, సుభాష్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటి వేషధారణలో ఆకర్షించారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి



నవతెలంగాణ-కౌటాల

క్రీడాకారులు పోటీలలో క్రీడా స్ఫూర్తితో ఆడాలని జిల్లా పరిషత్ చైర్మెన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో సూర్యా భాయ్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఈర్ష ద్వేషాలు లేకుండా క్రీడలు ప్రశాంత వాతావరణంలో ముగించుకోవాలన్నారు. గ్రామీణ స్థాయి క్రీడల్లో పాల్గొనడం వలన క్రీడాకారుల్లోని ప్రతిభ బయటపడుతుందన్నారు. యువత తమ దృష్టిని క్రీడలు, ఉపాధి, ఉన్నత చదువులు ,ఉద్యోగాల సాధనపై కేంద్రీకరించాలన్నారు. అనంతరం కాసేపు వాలీబాల్ ఆటలు ఆడారు. ఆయన వెంట కౌటాల, చింతలమానపల్లి ఎంపీపీలు బస్సార్ కారు విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, సర్పంచ్ ఒజ్జల మౌనిష్, ఉపసర్పంచ్ పసునూరి తిరుపతి, కోఆప్షన సభ్యుడు అజ్మత్ అలీ, సీనియర్ ఉపాధ్యాయుడు లూర్దు రాజు, నాయకులు డబ్బా బాపు, బీఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్ గౌడ్, మధుకర్, అశోక్, ప్రకాష్, అత్మరామ్, రమేష్, రామచందర్,బ్రహ్మయ్య, గోపాల్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

నవతెలంగాణ-బెజ్జూరు

వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు కనబరిచిన మండలానికి చెందిన ఎంపీఓ రమేష్‌రెడ్డి, మర్తిడి పంచాయతీ సెక్రటరీ గురుదాస్, తహసీల్దార్ కార్యాలయం ఆపరేటర్ టాకె భీంరావుకు ఉత్తమ అవార్డులు శుక్రవారం కలెక్టర్ హేమంత్ సహదేవరావు బొర్కుడె అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి

- ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్

నవతెలంగాణ-చింతలమానేపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను కార్మిక, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి పదేండ్లలో రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. మోదీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు సరైన సమయంలో ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీ మేరకు రూ. పదివేల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 11న కాగజ్‌నగర్‌లో నిర్వహించే కార్మిక బహిరంగ సభ సమ్మెను విజవంతం చేయాలని కోరారు. అనంతరం సమ్మెలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు శారద, గౌరు బాయి, తారబాయి, వనిత, విమల పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్

పురుగులమందు తాగి బాలుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పురుగులమందు తాగి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని మొవాడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మొవాడ గ్రామానికి చెందిన కుమరం మధుకర్(14) ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గురువారం హాస్టల్ నుంచి ఇంటికి వెళ్లడంతో బాలుని తల్లిదండ్రులు హాస్టల్ నుంచి ఇంటికి ఎందుకు వచ్చావని మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన బాలుడు ఇంట్లో ఉన్న గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మధుకర్‌ను 108లో ఆసిఫాబాద్ ఆస్పత్రికి వైద్యం కోసం తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





నవతెలంగాణ-ఆసిఫాబాద్

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కలెక్టర్ బోర్కడే హేమంత్, ఎస్పీ సురేష్ కుమార్‌లో ముఖ్య అతిథులుగా హాజరుకాగా వివిధ పాఠశాలల విద్యార్థులు వారివారి నృత్య ప్రదర్శనలు చేశారు. పది పాఠశాల నుండి విద్యార్థినివిద్యార్థుల నత్య ప్రదర్శన చేశారు. ఇందులో కలెక్టర్ కూతురు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ దీవెన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాజశేఖర్, చీల నితీష్, శ్రీకాంత్, రాజ్ కుమార్, అభిలాశ్, కపాల్, ప్రతాప్, సత్యనారాయణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజాపాలనే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజాపాలనే లక్ష్యంగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని కలెక్టర్ బోర్కడే హేమంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణ, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎస్పీ సురేష్ కుమార్, జడ్పీటీసీ నాగేశ్వరరావుతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందన స్వీకరించి, జిల్లా ప్రగతిపై నివేదికను చదివి, అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాపాలనే అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. పౌర సమాజపు ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని జిల్లాలో పరిపాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు అమల్లోకి వచ్చినట్టు వివరించారు. దీనిలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. జిల్లాలో 57 పల్లె వెలుగు, 6 ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రతిరోజు 17,150 మంది మహిళలు ప్రయాణాన్ని సాగిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య రక్షణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిని రూ.10 లక్షలకు పెంచి, 1672 రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 8 ఆస్పత్రుల్లో సేవలను పొందవచ్చన్నారు. ప్రజాపాలన అందించే లక్ష్యంతో డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించగా, జిల్లాలో 1,62,412 దరఖాస్తులు వచ్చాయన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతును రాజు చేయడమే ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో జిల్లా మరింత అభివృద్ధి చెందనున్నట్లు దీనికి అవసరమైన ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లా సమైక్యకు రూ. 13,16,000 చెక్కు అందించి, గణతంత్ర వేడుకలకు డ్రెస్ కోడ్‌తో కూడిన బ్యాండ్ అందించిన కాగజ్‌నగర్ ఫాతిమా కాన్వెంట్ పాఠశాల విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీఓ కదం సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



గత వేడుకలకు భిన్నంగా నిర్వహణ..

రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి గణతంత్ర వేడుకలు జిల్లాలో భిన్నంగా జరిగాయి. జిల్లా ఆవిర్భావం తర్వాత ఏడేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్య అతిథి ముందుగా నిర్ణయించబడి ఆయనే ప్రగతి నివేదిక ప్రకటించేవారు. దానికి భిన్నంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా ఉండడమే కాకుండా విభాగాల వారిగా ప్రగతి నివేదిక లేకుండా సూటిగా ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందని వివరించారు. ప్రగతి నివేదికను సూటిగా చెప్పడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో జరిగిన మొదటి గణతంత్ర వేడుకలు భిన్నంగా జరిగాయని చెప్పవచ్చు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జైనూర్

మండలకేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈఓపీ మహమ్మద్ షాదిక్‌మియా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్ ఉట్నూర్ నుండి జైనూర్ వరకు మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. సిర్పూర్(యు), జైనూర్ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడిగా బోగె ఉపేందర్

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడిగా గోలేటికి చెందిన ఉపేందర్‌ను ఎన్నుకున్నట్టు ఆ సంఘం గౌరవధ్యక్షుడు రామడుగు లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు రవాణాలో ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్ అండ్ డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. వారి హక్కుల సాధన కోసం తమ సంఘం పోరాడుతుందన్నారు.

అవార్డు గ్రహీతలు వీరే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ఆయా శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఎంపిక చేసి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులను అందించారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ వివిధ విభాగాల్లో ఉత్తమంగా పనిచేసిన 194 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. అవార్డు పొందిన వారిలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీఓ కదం సురేష్, డీఆర్‌డీఓ సురేందర్, డీపీఓ అహ్మద్ ఓమర్ హుస్సేన్, ఈడీఎం గౌతమ్ రాజు, మేనేజర్ రాజేందర్, రెవెన్యూ విభాగంలో కలెక్టరేట్ ఏఓ రఫత్ హుస్సేన్, సూపరింటెండెంట్లు మధుకర్, రియాజ్ అలీ, తహసీల్దరులు రమేష్, రోహిముద్దీన్, కిరణ్, శ్రీనివాస్, డీఈఓ ప్రమోద్, నాయబ్ తహసీల్దారులు మస్యూర్ అలీ, జితేందర్, పోచన్న, శ్రీనివాస్, ఊర్మిళ, శ్రావణ్ కుమార్, రఘునాథ్ రావు, రామ్ లాల్, సరితలు ఉండగా, ఇతర స్థాయిలో జయరాం, వివేక్, ముసవీర్ హుస్సేన్, జుగాడి రావు, జఫర్ అహ్మద్, శృతి కాలిక్, ముబీన్, మాజీద్, నవీన్, ప్రశాంత్, కేదారి, బానేష్, వెంకటి, రవికాంత్, రాజశేఖర్, జిలాని, వసీం, సాయిసృజన్, యాసీన్, రాము, కుమార్, కార్తీక్, కృష్ణ, శ్రీకాంత్, రవి, సలీం, లక్ష్మి, రామచందర్, ప్రవీణ్, జగదీష్, పోలీస్ విభాగంలో రెబ్బెన సీఐ నరేందర్, ఎస్సైలు సోనియా, ప్రవీణ్, తేజస్విని, కానిస్టేబుళ్లు సాయిబాబా, కిరణ్, బాబురావు, దుర్గాప్రసాద్, నయీమ్, ప్రభుదేవ్, ఆడేల్లు, ఉత్తం, విద్యుత్ విభాగంలో సబ్ ఇంజనీర్ అజయ్ కుమార్‌తో పాటు ఇతర స్థాయిలో సురేష్ బాబు, శ్రావణ్ కుమార్, పురుషోత్తం, అబ్దుల్ ఆలం, జగదీష్ కుమార్, సుంతాదేవి, కమలాకర్, రాజేందర్, వెంకటేష్, మహేందర్, సంతోష్ కుమార్ ఉన్నారు. జిల్లా ప్రజా పరిషత్ విభాగంలో ఎంపీడీఓ ప్రసాద్, సిబ్బంది సుధాకర్ రెడ్డి, సదాశివ్, దీపక్ రావు, శంకరలింగం, అహ్మద్ పాషా, సుభాష్, లక్ష్మీబాయి, డీఆర్డీఏలో ఏపీడి శ్రీనివాస్, ఇతర స్థాయిలో చంద్రయ్య, ఆంజనేయులు, షేక్ అహ్మద్, శ్రావణ్, మోషన్ బిన్ అహ్మద్, సెర్ప్ విభాగంలో మహిత కుమారి, దుర్గయ్య, స్వరూప, మురళీమోహన్, ఆర్క భాను, జంగుబాయి, జాడీ ఇందు, చైతన్య కాగజ్‌నగర్ వెలుగు స్వయం సహాయక సంఘం సభ్యులు, వ్యవసాయ విభాగంలో ఏడీఏ కృష్ణారెడ్డి, ఇతర స్థాయిలో నరేష్, స్రవంతి, గణేష్, లావణ్య, ప్రియసుగంధి, సతీష్ కుమార్, పంచాయతీరాజ్ విభాగంలో కాగజ్‌నగర్ డివిజన్ పంచాయతీ అధికారి సురేష్ బాబు, సిబ్బంది రమేష్ రెడ్డి, ఋషి, ఆరిఫ్ అహ్మద్, ముబీన్ భాష, వాజిద్ భాష, భీమ్‌రావు, శ్రీలత, ఉదయరాం, ప్రసాద్, దేవరావు, మధుకర్, స్రవంతి, దినేష్ కుమార్, రాజు, చిన్ను, లక్ష్మి, గురుదాస్, సాయికృష్ణ, కృష్ణమూర్తి, సుమలత, ఆసిఫ్ అలీ, లక్ష్మి, కుచ్చుద్దీన్, సంధ్యారాణి, రామయ్య వెటర్నరీ విభాగంలో డాక్టర్ బి.రాకేష్, రియాజ్, ప్రభు కుమార్, సమాచార ప్రసార శాఖలో రమేష్, వెంకటేశ్వర్, శాంతి కమిటీకి సంబంధించి అబ్దుల్ ఫయాజ్, తాటిపెల్లి అశోక్, సయ్యద్ బిన్ మోసిన్, అనర్థం తిరుపతి, ఇసార్ అహ్మద్, హిమాముద్దీన్, శివకుమార్ గౌడ్, శివకుమార్ ఉండగా, ఎస్సీ విభాగంలో శేషగిరిరావు, శ్రీనివాస్, బీసీ విభాగంలో గంగాధర్, మైనార్టీ విభాగంలో తౌశిక్, గిరిజన సంక్షేమ విభాగంలో సుధాకర్, ఆయుష్ విభాగంలో సుజాత, నాగరాజ్, బ్యాంకు విభాగంలో నరసింహస్వామి, ప్లానింగ్ విభాగంలో శ్రీపాద, తిరుపతి, మైనింగ్ విభాగంలో చంద్రకళ, కోఆపరేటివ్ విభాగంలో సామ్యూల్ మాథ్యూస్, సర్వే విభాగంలో శశికళ, ఆర్అండ్‌బి విభాగంలో లక్ష్మీనారాయణ, నగేష్, ఎస్సీ కార్పొరేషన్‌లో శ్రీనివాస్, మత్స్య శాఖలో వసంత, గ్రామీణ అభివృద్ధి శాఖలో శ్రీనివాస్, చంద్రయ్య, ఎస్సీ అభివృద్ధి శాఖలో సత్యజిత్ మండల్, జయశంకర్, సత్యనారాయణ, ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో ఏఓ అరుణ భాయి, ఏఎంవీఐ మోహన్ గౌడ్, ఇంటర్మీడియట్ విభాగంలో జైనూర్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, జూనియర్ లెక్చరర్ చంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ కమల, హార్టికల్చర్ విభాగంలో అబ్దుల్ నదీమ్, సోము, ఇరిగేషన్ విభాగంలో సిద్ధిక్, అలీ, తిరుపతి, చంద్ర మండల్, టీఎస్ ఆర్టీసిలో కేజీ రావు, రషీద్, వీబీ రావు, తిరుపతి, మిషన్ భగీరథ శైలేందర్, రాజశేఖర్, రవీందర్, ఇమాముద్దీన్, వైద్య ఆరోగ్యశాఖలో మెడికల్ ఆఫీసర్ కౌసర్ ఫాతిమా తోపాటు, ఏఎన్ఎం జ్యోతి, ఆశ సోంబాయి ఉన్నారు.



సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



సకాలంలో పట్టణంలోని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అధికారులు, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధి గద్దెరాగడి, సాయి కుటీర్, బి జోన్ ప్రాంతాలలో పర్యటించారు. డ్రైనేజీ సమస్యను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం క్యాతనపల్లి ఆర్‌ఓబీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, భూ నిర్వాసితులకు రెండు మూడు రోజుల్లో పరిహారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌ఓబీ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఫోన్‌లో సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తహసీల్దార్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, వార్డు కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా పోలీసుల సేవలు

నవతెలంగాణ-జైపూర్



శాంతభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలతో మమేకమై స్నేహపూర్వక వాతావరణంలో పోలీసుల సేవలు కొనసాగుతున్నాయని జైపూర్ ఏసీపీ మోహన్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సర్పించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ బ్రిటీష్ పాలనను నుండి స్వాతంత్రం వచ్చినప్పటికీ జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలకు లోబడి పోలీసులు ప్రజలకు సేవలు అందిస్తూ రక్షణ కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు స్వాంతత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు, ఎస్సై ఉపేందర్ రావు, రాజేష్, నాగరాజు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


హాజీపూర్‌లో..

నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ) కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చీఫ్ మేనేజర్ వి. విశ్వేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇందులో మంచిర్యాల అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి. మల్లేష్, సంజీవయ్య, నరేష్, ఆర్. రాజేశం, రామదాసు, రాజబాబు రెడ్డి, పూర్ణచందర్ పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకనికి గౌరవ వందనం చేసి ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. 13వ బెటాలియన్‌లో కమాండెంట్ సయ్యద్ జమీల్ భాష, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అబ్దుల్ హై, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్, మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని నంనూర్ పునరావాస కాలనీలో యూత్ అధ్యక్షుడు ఎనగందుల మల్లేష్ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

రామకృష్ణాపూర్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి.వెంకట నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతిభను గుర్తించి వారి సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మెన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కాసిపేటలో..

మందమర్రి : 75వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీఐ మహేందర్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న జె విశ్వనాథ్ (పీసీ 2913)ని సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు మల్లేశం, మజీద్ ఖాన్, భగవత్, హెడ్ కానిస్టేబుళ్లఉత్తమ్, రాజాగౌడ్, గోపికృష్ణ, దేవేందర్ పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ లడ్డూరి రమేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మీ కనకదుర్గ, సహజ, భాగ్య లక్ష్మీ మహేరున్నీసా బేగం, మంగళ, లక్ష్మీ భరద్వాజ్, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

జైపూర్ : ఉమ్మడి జైపూర్ మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ సత్యనారాయణ, భీమారం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ఉమ్మడి మండలంలో గ్రామాల సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.


మందమర్రిలో..

నస్పూర్ : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తన్నీరు రమేష్, మాల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మనోజ్ కుమార్, శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు తలారి రాజు, సీసీసీ కార్నర్‌లో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, నస్పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్ సనత్, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తం రెడ్డి, నర్సయ్య భవన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, షిర్కే సెంటర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కలవేన శంకర్, శ్రీరాంపూర్ హెచ్ఎంఎస్ కార్యాలయంలో హెచ్ఎంఎస్ కేంద్ర కార్యదర్శి గొల్ల సత్తన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.


తాండూరులో..

ప్రాణహిత స్టేడియంలో..

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జీఎం కార్యాలయం, ప్రాణహిత స్టేడియంలో జీఎం బి.సంజీవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, సేఫ్ సెక్యూరిటీ సిబ్బంది, శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 2023 సంవత్సరానికి ఉత్తమ ఉద్యోగులు, అధికారులుగా గుర్తించిన వారిని, విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌లో గెలుపొందిన వారికి, సంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి జీఎం బహుమతులను ప్రధానం చేశారు.

తాండూర్ : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రోహిత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కిరణ్‌మాయి, పీహెచ్‌సీలో డా. కుమారస్వామి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దత్తు మూర్తి, కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ సుమన చైతన్య జాతీయజెండాను ఆవిష్కరించారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింతా అశోక్, మండల అధ్యక్షులు పింగిళి రమేష్, ఎంపీపీ అన్నం మంగ చిన్నాన్న పాల్గొన్నారు.

కాసిపేట : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భోజన్న, సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ నీలా రాంచందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ వందన, విద్యా వనరుల కేంద్రంలో కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి, సోమగూడెం(కె)లో సర్పంచ్ సపాట్ శంకర్, సోమగూగూడెం భరత్ కాలనీలో సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, ప్రెస్ క్లబ్ భవనం వద్ద క్లబ్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్, ముత్యంపల్లి ఆటో స్టాండ్ వద్ద టీసీ సెల్ అధ్యక్షుడు రేషవేణి స్వామి, పాఠశాలల్లో హెచ్ఎంలు, పంచాయతీల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.


నస్పూర్‌లో..

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కేసీఆర్ అనాలోచిత నిర్ణయం

- రూ.లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం : చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి


అన్నారం బ్యారేజ్ తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వివేక్

నవతెలంగాణ-జైపూర్

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనాలోచిత నిర్ణయంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి విమర్శించారు. శుక్రవారం చెన్నూర్ మండలం సుందరశాల శివారు గోదావరి తీర ప్రాంతాన్ని సంధర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రూ. లక్షల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం అయ్యిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతికి బాధ్యుడైన కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో నాలుగు సంవత్సరాలుగా తీర ప్రాంత భూములు ముంపుకు గురవుతున్నట్లు బాధిత రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వివేక్ గోదావరి వరద నీటి నివారణ చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నిరుపయోగమైన ప్రాజెక్టు నిర్మాణంతో ప్రజాధనం వృధా కాగా నిర్మాణపు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కుబేరులయ్యారని, సదరు కాంట్రాక్టర్‌పై ఈడీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఫిర్యాదుతో నాపైన విచారణ చేపట్టిన ఈడీ అధికారులు గతంలో అనేక మార్లు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫిర్యాదులు చేసినా స్పందించలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఇబ్బందులను సంబంధిత ఇరిగేష్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంతర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. బ్యాక్ వాటర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుబ్బగూడెం నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ నిర్వాసిత గ్రామమైన దుబ్బగూడెం గ్రామస్తులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ శివారులో చేపట్టిన బోర్ పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. సింగరేణి అధికారులు కేకే ఓసీలో ఉద్యోగం కల్పిస్తామని మాట ఇచ్చి మూడు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగినా ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. తగిన న్యాయం చేయాలని, లేకుంటే ప్రాజెక్టుని అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

నవతెలంగాణ-తాండూర్

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని విద్యా భారతి విద్యాసంస్థల చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు భరతమాత, గాంధీ, నెహ్రూ, వల్లభాయ్ పటేల్, రాణి రుద్రమ దేవి, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు వేషధారణలతో వచ్చారు. సుస్థిర వ్యవసాయం ప్లాస్టిక్ నిషేధం, సీడ్ బాల్స్, పర్యావరణ సమతుల్యత, పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలను ప్రదర్శించారు. తహసీల్దార్ రోహిత్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళీధర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, విద్యా భారతి విద్యాసంస్థల డైరెక్టర్ శరత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో గాయపడిన వ్యక్తికి పరిహారం

నవతెలంగాణ-జన్నారం

గత సంవత్సరం అడవి పంది దాడిలో గాయాల పాలైన మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన చిలువేరు రవికి నష్ట పరిహారం మంజూరైంది. శుక్రవారం తాళ్లపేట అటవీ శాఖ అధికారి సుష్మారావు రూ. 70831 చెక్కును నష్టపరిహారంగా అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి జంతువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎఫ్ఎస్ఓ యధమ్మ ఎఫ్‌బీఓ లాల్బాయ్ పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీలో నినాదాలు చేస్తున్న కార్మిక, రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-హాజీపూర్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ కార్పొరేటు, మతత్వ విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీకి నిధులు పెంచి 200 రోజుల పని కల్పించాలని, రోజు కూలి రూ.600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. కార్మిక, రైతు సంఘాలు ఏకమై పోరాటలు నిర్వహించాలన్నారు. రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతుల ఉద్యమం తరువాత నల్ల బిల్లులను ఉపసంహించిన కేంద్రం మరోసారి దాన్ని అమలు చేసే యోచనలో ఉందన్నారు. ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, సీఐటీయూ దుంపల రంజిత్, వివిధ కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-జైపూర్

నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలో పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించినంతరం ముదిగుంట గ్రామ పంచాయతి సర్పంచ్ దుగుట జ్యోతి పందరితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మిట్టపల్లి గ్రామంలో ఎండ్ల బండ్ల పోటీలు ప్రారంభించి విజేతలకు బహుమతులు అందించారు. అదేవిధంగా చెన్నూర్‌లో హైదరాబాద్ స్లీపర్ క్లాస్ ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. టేకుమట్ల గ్రామంలో కాకా వెంకటస్వామి క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఫయాజోద్దీన్, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, చల్ల సత్యనారాయణ రెడ్డి, చల్ల విశ్వంబర్ రెడ్డి, లింగారెడ్డి, నామాల తిరుపతి, బేతు తిరుపతి రెడ్డి, గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అంకూస్, బేద మల్లేష్, తాళ్లపల్లి కిరణ్‌గౌడ్, చల్ల ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెలో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్

ముదిగుంట బీఆర్ఎస్ సర్పంచ్ దుగుట జ్యోతి పందరి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్‌లోచేరారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ జాడి విజయ లక్ష్మణ్, వార్డు సభ్యులు ఆనవేన బాపు, సోతుకు పోషం, పలువురు యువకులు చేరాగా వారికి కండువాలు వేసి ఆహ్వానించారు.

క్రికెట్ క్రీడాకారులకు దస్తులు పంపిణీ

టేకుమట్ల గ్రామంలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీడబ్ల్యూసీ సభ్యులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వెంకటస్వామి క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఎల్కంటి గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకుడు గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు సహించేది లేదు

- మాజీ విప్ బాల్క సుమన్



నవతెలంగాణ-నస్పూర్

బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు, దాడులకు పాల్పడితే సహించేది లేదని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసినంతరం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే జైలుకెళ్లడానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. కార్యకర్తలకు ఏం జరిగినా ఎదుర్కునేందుకు మానసికంగా సిద్ధం అవ్వాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు సన్నద్ధం కావాలని, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జనవరి 30న బెల్లంపల్లి, ఫిబ్రవరి 4న చెన్నూరు, 5న మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్రస్థాయి నాయకులు కూడా హాజరవుతారన్నారు. ఈ సమావేశాలకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ అభివృద్ధిని కాంగ్రెస్ అబద్ధాలు ఓడించాయని, ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతున్నాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చేలా ఒత్తిడి తీసుకొస్తామన్నారు. గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చెన్నూర్ ఎత్తిపోతల పథకం, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, గతంలో మంజూరు చేసిన రోడ్లు నిలిపివేయద్దన్నారు.

ఎమ్మెల్యే వివేక్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-జైపూర్

ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని జైపూర్ మాజీ ఎంపీటీసీ గద్దల లక్ష్మణ్ శాలువాతో సన్మానించారు. శుక్రవారం జైపూర్ మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన ఆయన రైతు సంఘం నాయకుడు అంబల్ల రవితో కలిసి ఎమ్మెల్యేను సత్కరించారు.

పెద్దనపల్లి, సోమగూడెం(కె) గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పెద్దనపల్లి, సోమగూడెం(కె) గ్రామ యూత్ కమిటీలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సర్పంచ్ వేముల కృష్ణ, యూత్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకొని నియామకపత్రాలను అందించారు. పెద్దనపల్లి యూత్ అధ్యక్షుడిగా చెండె నవీన్, సోమగూడెం(కె) యూత్ అధ్యక్షుడిగా బానోత్ రవి, ఉపాధ్యాక్షుడిగా బదావత్ కృష్ణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జర్పుల తిరుమల్, నాయకులు కొత్త రమేశ్ చిన్నాలి మధు. రాజు, రవి, పున్నం, రమేశ్, పరుశు రాం, రాజా, శేఖర్ శ్రీధర్, నరశ్ పాల్గొన్నారు.

సమాజసేవలో ముందుంటాం

నవతెలంగాణ-జన్నారం

సమాజ సేవలో తాము ముందుంటామని స్నేహ యూత్ అధ్యక్షుడు దుమల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రులలో స్నేహ యూత్ స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేశామన్నారు. అవసరమున్న వారికి రక్తదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు అశోక్ రమేష్, ప్రశాంత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న పోలీస్ అధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులను గుర్తించి, అవార్డులను అందజేశారు. అందులో భాగంగా పోలీస్‌శాఖ నుంచి పది మంది అవార్డులను కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న వారిలో సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ సాయినాథ్, ఇచ్చోడ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, సిరికొండ ఎస్సై శ్రీకాంత్, డీసీఆర్బీ హెడ్ కానిస్టేబుల్ అత్తఉల్లాఖాన్, డబ్ల్యూ పీఎస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆదిలాబాద్ రూరల్ పీఎస్ కానిస్టేబుల్ శరత్ చంద్ర ప్రసాద్, బజార్‌హత్నూర్ పీఎస్ కానిస్టేబుల్ గంగారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుల్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కానిస్టేబుల్ పురుషోత్తం, హోంగార్డ్ గణేష్ ఉన్నారు. వీరికి జిల్లా ఎస్పీ, పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న సుజాత

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని ఎల్లారం గ్రామ పంచాయతీ సెక్రటరీ కొత్త సుజాత ఉత్తమ కార్యదర్శి అవార్డును జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులో బాధ్యతపెరిందని ఈ సందర్భంగా కార్యదర్శి అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీఓ విజయ్ ప్రసాద్, ఏపీఓ వెంకటరమణ, సర్పంచ్ పింగిళి శ్రీలత రమేష్, పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

యూట్యూబ్ కళాకారుడికి సన్మానం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేషనల్ అంబేద్కర్ సెన జనరల్ సెక్రెటరీ తుంగపిండి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రి యూట్యూబ్ స్టార్ కాశిపేట స్వామి ఇటీవల పలు అవార్డులు పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ సెన జనరల్ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ యూట్యూబ్ రంగంలో రాణిస్తూ తనదైన శైలిలో నటనను ప్రదర్శిస్తూ ఒక యాక్టర్, డైరెక్టర్‌గా ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుంటున్న తెలిపారు. కోల్ బెల్ట్ మందమర్రి ఏరియాకు గుర్తింపు తెచ్చారని కొనియాడారు. తన నటనతో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

పట్టణ హెడ్ కానిస్టేబుల్‌కు అవార్డు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఉత్తమ విధులు నిర్వర్తించి మంచిర్యాల డీజీపీ రామ్‌నాద్ కేకన్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ ఎన్. రాజమౌళి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన పనులను గుర్తించి ఈ అవార్డు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా వసంత



నవతెలంగాణ-తాండూర్

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా కే.వసంత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్, డీపీఓ వెంకటేశ్వరరావు చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. గత సంవత్సరం దీన్ దయాల్ ఉపాధ్యాయ వికాస్ పురస్కారాల్లో గోపాల్ నగర్ పంచాయతీకి జిల్లా స్థాయిలో మూడవ స్థానం దక్కింది. తొమ్మిది సామాజిక అంశాలలో శ్రద్ధ వహించినందుకు ఆమెకు అవార్డు వచ్చింది. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అత్యున్నతమైన సౌకర్యాలు గల పాఠశాలను రాష్ట్రంలోనే మొదటిసారిగా నిర్మించినట్లు వసంత తెలిపారు. ఉత్తమ కార్యదర్శి అవార్డు అందుకున్న వసంతను మండల అధికారులు, నాయకులు, స్థానికులు ప్రశంసించారు

రాజ్యాంగ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

రాజ్యాంగ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం పోలీసు పరేడ్ మైదానం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు ప్లాటూన్లు కలెక్టర్, ఎస్పీ గౌస్ ఆలంకు గౌరవ వందనం సమర్పించి కవాతు నిర్వహించాయి.

స్టాళ్లను సందర్శించిన అధికారులు...

పట్టణంలోని పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సమాచార పౌరసంబంధాల శాఖ, పరిశ్రమలు, బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమం, విద్యాశాఖ, మహిళా శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహతో, అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్‌లో..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మహాత్మ గాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళినిరెడ్డి, పట్టణ కార్యదర్శి అరుణ్ కుమార్, కుంటాల రాములు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గెడం పోచ్చిరాం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమీనాఖాన్, పెద్ద నర్సిములు, స్వామి పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌లో గణతంత్ర వేడుకలు..

సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కట్ట కిష్టయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, గాజెంగుల రాజు, మెస్రం భాస్కర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలంలోని కుమురంభీం కాలనీలో తుడుం దెబ్బ మావల మండల కమిటీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గొడం గణేష్ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయిక సంజీవ్, బీజేపీ నాయకులు దేవర శ్రీలేఖ, కాంగ్రెస్ నాయకులు తొడసం ధనలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, విద్యార్థి సంఘం బి.రాహుల్, మాహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిరా, జిల్లా సహాయ కార్యదర్శి సోయం లలిత, డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, మావల మండల అధ్యక్షులు వెడ్మ ముకుందరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నాయకులు అధికారులు ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాయాల్లో తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీఓ రమాకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, సహకార సంఘ భవనంలో సీఏసీఎస్ చైర్మెన్ దామోదర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ధనశ్రీ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మహేందర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్, అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘ అధ్యక్షులు బూత దేవన్న, పశు వైద్యాధికారి డాక్టర్ దూదురాం,, గ్రామపంచాయతీ లో సర్పంచ్ కళ్లెం కరుణాకర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం స్వామి, అంగన్‌వాడీ కేంద్రాలలో మంజుల, రమణ, పద్మ జాతీయ జెండాను ఎగురవేశారు.

తాంసి : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అయా మండల కేంద్రాల్లో మొదటగా పోలీస్ స్టేషన్‌లో తాంసి ఎస్సై శివరాం, భీంపూర్ ఎస్సై లాల్ సింగ్ నాయక్, తహసీల్దార్ కార్యాలయాల్లో లక్ష్మి, హరిదాస్, ఎంపీడీఓ కార్యాలయంలో భూమయ్య, శ్రీనివాస్, సహకార సంఘం సొసైటీలో సీఈఓ కేశవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో బహుమతులను ప్రధానం చేశారు.

బోథ్ : మండల కేంద్రంలోని 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీఓ సుశీల్ రెడ్డి, ఐసీడీఎస్, అటవీ శాఖ, మార్కెట్, పోలీస్ స్టేషన్, కోర్ట్, గ్రామపంచాయతీలు, అంగన్‌వాడి భవనాలలో ఆయా అధికారులు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని పలు పురవీధులలో ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ మోహన్, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెంట్ వంశీమాధవ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలె మల్లేశం, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ సరిత, స్థానిక ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు సట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆపార్టీ మండల అధ్యక్షులు రాజ గంగన్న, బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ కార్యదర్శి సయ్యద్ ఆజాం అలీతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయా అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఉట్నూర్ : 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అనంతరం జాతీయ జండాను ఎగుర వేశారు. విద్యార్థుల నృత్యాలతో సభ ఆకటుకున్నాయి. పీఓ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలల్లో త్రివర్ణ పతాకాలను ఎగుర వేసి ఘనంగా నిర్వహించుకున్నారు. భారత రాజ్యాంగం అమలులో వచ్చిన సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు పట్టిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషిని కొనియాడారు. నేడు సమాజంలో మనం అనుభవిస్తున్న హక్కులు వారి పుణ్య ఫలితమేనని సూచించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ విధులను కాపాడుతూ మంచి పేరు తెచ్చుకునేలా కష్టపడి పని చేయాలని కోరారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో విడుదల చేస్తున్న పథకాలను నేరుగా ప్రజలకి అందేలా అధికారులు చూడాలని అన్నారు. విధుల్లో కష్టపడి పేరు తెచ్చుకున్న ఉద్యోగులకు పీఓ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులో వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా అంబేద్కర్‌ని స్మరించుకోవాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషనర్ మహిళ సభ్యురాలు ఈశ్వరి బాయి, ఏపీఓ భీంరావు, డీడీ దిలీప్ కుమార్, రాంబాబు, ఈఈ భీంరావ్, జగన్, మెస్రం మనోహర్ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లతో పాటు ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

లింగోజీతండాలో...

మండలంలోని లింగోజీతండా గ్రామంలో న్యూ నలందా పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పంద్ర జైవంతరావు, సర్పంచ్ జాదవ్ హరి నాయక్ హాజరయ్యారు. అంబేద్కర్, గాంధీ చిత్ర పటానికి పూలమాలాలు వేసి నివాళిలర్పించి, జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కంటే ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పై ఎక్కువ దష్టి పెట్టి చదువు చదివిస్తారని, చిన్న పిల్లలకు చూసి నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ... మా గ్రామంలో ప్రైవేట్ పాఠశాల ఏర్పాటుకున్న యాజమాన్యం ను ప్రతేకంగా ధన్యవాదములు తెలిపారు. అనంతరం విద్యార్థులకు క్రీడాలో గెలపొందీన్నా వారికి బహుమతులను అందజేశారు. పాఠశాల డైరెక్టర్ జాదవ్ గణపతి నాయక్, కరెస్పాండ్ జాదవ్ వసంత్ రావులు, ఎంపీపీ, సర్పంచ్‌లకు శాలువాలతో సన్మానించి, మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు ఆశీల దత్తు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్మద, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం సంతోష్, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు అమూల్, మల్లేష్, ఇమామ్‌లు జెండాను ఆవిష్కరించారు.

లక్ష్మణచాంద : మండలంలో గణతంత్ర దినోత్సవ సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో పోలీస్ సిబ్బంది నుంచి తహసీల్దార్ శ్రీలత గౌరవవందనం స్వీకరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శేఖర్ జెండా ఎగరవేసి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గోలి గంగాధర్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్ ముత్యం రెడ్డి, ఎంపీఓ నసీరుద్దీన్, డిప్యూటి తహసీల్దార్ గంగాధర్, మండల వ్యవసాయధికారి ప్రవీణ్ కుమార్, నాయకులు అడ్వాల రమేష్, ఈటెల శ్రీనివాస్, నగేష్, గుడ్ల రంజిత్, విలేకరులు గుడిసె రాజేందర్, జెడ్డి మహేష్, గుజ్జరి ఈశ్వర్, పోశెట్టి, ముత్యం, శేఖర్ పాల్గొన్నారు.

నార్నూర్ : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఊరూరా జాతీయ జెండా రెపరెపలాడింది. నార్నూర్, గాదిగూడ మండల కేంద్రాలతో పాటు తాడిహత్నూర్, బేతల్‌గూడ సహా అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచులు కార్యదర్శులు మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కనక మోతు బాయి, చంద్రకళ రాజేశ్వర్, ఎంపీడీఓలు రమేష్, గంగాసింగ్, తహసీల్దార్ కార్యాలయంలో రాజలింగం, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ శారద, ఐకేపీ కార్యాలయంలో మైస రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు రవికిరణ్, మహేష్‌లు జెండాను ఆవిష్కరించారు. దీనితో పాటు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో, కళాశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్ నాయక్, డీటీ అమృత్‌లాల్, ఏపీఓలు సురేందర్, నితిన్, సర్పంచులు రాథోడ్ మధుకర్, సుజాత, పరమేశ్వర్, నాయకులు జాదవ్ ప్రకాష్ ఉన్నారు.

ఇచ్చోడ : మండల వ్యాప్తంగా ప్రజలు 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను తహసీల్దార్ తుకారాం ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ చౌహాన్ సునీత జాతీయ జెండాను ఎగురవేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి పి.రమేష్ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ గణేష్ జెండాను ఎగురవేశారు, అగ్నిమాపక కార్యాలయం వద్ద అగ్నిమాపక అధికారి రామారావు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇంద్రవెల్లి : ప్రభుత్వ కార్యాలయాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ప్రవీణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పుష్పలత జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సునీల్, మార్కెట్ యార్డ్‌లో రాజేశ్వర్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రోహిదాస్, మేజర్ గ్రామపంచాయతీలో కోరెంగ గాంధారి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు పార్డి(బి), పల్సి, సొనారి, మలేగాం, తదితర గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తూము లక్ష్మీ బాయి, వ్యవసాయ సహకార సంఘంలో చైర్మెన్ గంగా చరణ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోము జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ప్రధాన విధుల గుండా ర్యాలీ చేపట్టి గాంధీ, సుభాష్ చంద్రబోస్, భారత్‌మాత వివిధ వేషధారణలతో పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ అతికొద్దీన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, మండల విద్యా వనరుల కార్యాలయంలో విద్యాధికారి మైసజీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ వినోద్ రెడ్డి, ఏరువాక, వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రధాన శాస్త్రవేత్త నర్సయ్య, ఎడీఏకార్యాలయంలో ఏఓ భాస్కర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఓ గురుచరన్ ముధోల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాజేందర్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ శ్రీమతి, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్, మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డా.విజయ్ ఆనంద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కైసర్ పాష, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ వెంకటేష్ గౌడ్ ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీలలో సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రభింద్రా, అక్షర, శ్రీవిద్యా భాష్యం, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాడవాడలో త్రివర్ణ పతాకం రెపరేపలాండింది. పాఠశాలల్లో విద్యార్థులుకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

జైనథ్ : మండల కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు, అధికారులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, కోడిచెర్ల సుదర్శన్, నాయకులు లింగారెడ్డి, ఎంపీడీఓ గజానన్, తహసీల్ధార్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.



తాంసిలో..



తలమడుగులో..



లక్ష్మణచాందలో..



ముధోల్‌లో..



ఇంద్రవెల్లిలో..

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలతో పాటు మండలాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, కార్తీక్, ఇతర నాయకులు పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ జెండా ఆవిష్కరించి, అటవీ శాఖలో ఉత్తమంగా పనిచేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ, అధికారులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో సంఘం అధ్యక్షుడు కరుణాగౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, మధుసూదన్, కోశాధికారి కిష్టయ్య, నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, కనకమ్మ, అమల, పద్మ సత్యమ్మ సుభాష్ సింగ్, నాగయ్య పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సురేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. పోలీస్ శాఖలో ఉత్తమంగా పనిచేసిన 52 మందికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వరరావు, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, డీసీఆర్బీ డీఎస్పీ రమేష్, సీఐలు, ఆర్ఐలు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ సంఘం సభ్యులు మధుకర్, శ్రీనివాస్, తిరుపతి బీసీ సంఘం నాయకులు ప్రశాంత్, ప్రణయ్ పాల్గొన్నారు. వాంకిడి : మండల కేంద్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రెహీమొద్దీన్, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ రెబిక, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ మిలింద్‌కుమార్, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి వినయ్ ఉప్రె, గ్రామ పంచాయతీ కార్యాలయంలో తుకారాం, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మెన్ పెంటు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజ్ గౌడ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ డుబ్బులు నానయ్య, జీపీ కార్యాలయంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, నక్షత్ర మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం తిరుపతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం జైరాజ్, గాయత్రీ విద్యాలయంలో హెచ్ఎం గురువయ్య, బీజేపీ మండల అధ్యక్షులు రామగోని తిరుపతి గౌడ్ ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు బహుమతులు అందించారు.

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ పట్టణ, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మువన్నెల జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సర్సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసం, గాంధీ చౌక్, తెలంగాణ తల్లి చౌరస్తా, లారీ చౌరస్తా, ప్రజా కార్యాలయంలో, నౌగాంబస్తీలోని పురుషోత్తమరావు విగ్రహం వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాగజ్‌నగర్ పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలులేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బీజేపీ కార్యాలయం, సరస్వతి శిశుమందిర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ నివాసంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీపురుశెట్టి శంకరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి సిద్దంశెట్టి బాస్కర్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ ఉమామహేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, ఎన్టీఆర్ చౌరస్తా, గాంధీనగర్‌లో టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు గుల్లపల్లి ఆనంద్, పద్మశాలి కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు దాసరి వెంకటేసష్, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆర్ఎల్‌సీ గుల్బం శ్రీధర్, నవోదయలో ప్రిన్సిపాల్ చక్రపాణి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలుపాఠశాలల్లో చిన్నారుల ప్రత్యేక వేషధారణ ఆకట్టుకుంది.

పెంచికల్‌పేట్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజిమొగ్గ సుజాత, అటవీ శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి రేంజర్ సుధాకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కొమురయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి నేహా, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం నిర్మళ, కస్తూర్బాగాంధీ ఎస్ఓ శారద, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు.

కౌటాల : 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జీపీ కార్యాలయంలో సర్పంచ్ వాజ్జెల మౌనీష్, పశు వైద్యశాలలో వైద్యాధికారి శ్రీకాంత్, పీఏసీఎస్‌లో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కుమురం మాంతయ్య, ఎంఆర్‌సీలో ఎంఈఓ సోమయ్య, రైతువేదికలో వ్యవసాయ అధికారి రాజేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఏడీఈ కార్యాలయంలో ఏడీఈ రాజేశ్వర్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై దేవిసింగ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అకౌంటెంట్ రాజేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రయివేటు పాఠశాలల్లో హెచ్ఎంలు తిరుపతి, గోపాల్, రాజ్‌కుమార్, థోమ్‌తోమస్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌నాయక్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఎంఆర్ఐ దిలీప్, ఏపీఎం వెంకటరమణ, ఏపీఓ పూర్ణిమ, ఎంపీఓ మౌనిక, పీఏసీఎస్‌సీ సీఈఓ రాజేష్, ఎంపీటీసీలు శిరీష, మనీష్, వసంత్‌రావు, మోతిరాం, కోఆప్షన్‌సభ్యుడు అజ్మత్ అలీ, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసంత్‌రావు, మాజీ ఎంపీపీ గంగారాం, పీఏసీఎస్ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషాదారణలతో అలరించారు. లంబాడిగూడ గ్రామ పంచాయతీలో పింకీ వ్యాపారి వేసిన ముగ్గు పలువురిని ఆకర్షించింది. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు జాతీయ నాయకుల వేషాదారణ దరించి అలరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రోజారమణి, బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు సకారాం, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, బీజేపీ అధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ, కాంగ్రెస్ అధ్యక్షుడు బూసా శంకర్, జీపీలో సర్పంచ్ అన్సర్‌హుస్సేన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విక్రమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న సమయంలో జెండా ఉల్టాగా ఎగరవేయడంతో తిరిగి సరిచేసి మళ్లీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మారుబాయి, ఏఓ రాజులనాయుడు, ఎంఈఓ రమేష్‌బాబు, ఎఫ్ఆర్ఓ దయాకర్, ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, బీఆర్ఎస్ నాయకులు డోకె వెంకన్న, బశరత్‌ఖాన్, జావీద్ అలీ, జావిద్ హుస్సేన్, తంగెడిపెల్లి మహేష్, నరేందర్‌గౌడ్, పుల్లూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు అఖిల్, శైలేష్, బీజేపీ నాయకులు శ్యాంసుందర్, డిగంబర్, పద్మాకర్ పాల్గొన్నారు.



కెరమెరి : మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షరీఫ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, పోలీస్టేషన్‌లో ఎస్సై గుంపుల విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాథోడ్ బయనబాయి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం జగదీశ్వర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ గోపికాంత్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో మజారోద్దీన్, సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ మోహర్లే శంకర్, పశు వైద్యశాలలో అసిస్టెంట్ వైద్యాధికారిణి సోనియా జాతీయజెండా ఆవిష్కరించారు.

సిర్పూర్(టి) : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో పలు పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి అజయ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేశ్వర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని మధులత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దీకొండ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జైనూర్ : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సందీప్‌కుమార్, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ ఇందిరా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుమ్ర తిరుమల, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సిర్పూర్(యు)లో

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఆయా సర్పంచ్‌లు మూడు రంగుల జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ మధుసూధన్, సర్పంచ్‌లు మెస్రం భూపతి, ఆత్రం వీనాబాయి పాల్గొన్నారు.

లింగాపూర్‌లో...

మండలంలో గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రంగుల జెండా రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడె సవిత ప్రేమ్, జెడ్పీటీసీ అడె రక్కాబాయి లక్యానాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీడీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి బీమన్న క్రీడా మైదానంలో తెలంగాణ జాతీయ సమీకృత, 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జీఎం మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్అండ్‌పీసీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ కార్మికులుగా ఉత్తమ సింగరేణీలుగా ఎంపికైన కార్మికులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు. అనంతరం చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, ఎస్ఎంపీసీ సెక్యూరిటీ ఆపీసర్ వరప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఖైరిగూడ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గోలేటి సీహెచ్‌పీ డీజీఎం జాడె భీంరావు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

గోలేటిలో..

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గోలేటిలోని కేఎల్ మహేంద్రభవనంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉయిక చంద్రశేఖర్, దేవరకొండ దివాకర్, కాంట్రాక్టు కార్మికుల అధ్యక్షుడు రాయిళ్ల నర్సయ్య, నాయకులు రవి, కె రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంప్లాయీస్ అవార్డు తీసుకున్న జేఎల్ఎం



నవతెలంగాణ-రెబ్బెన

ఉత్తమ ఎంప్లాయీస్ అవార్డును నార్త్ పవర్ డిస్ట్రిబూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా రెబ్బెన మండల జేఎల్ఎం సురేష్ అందజేశారు. గోలేటిలోని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం యూనియన్ కార్యాలయం వద్ద టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాసరావు గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు.